

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

సోమవారం 3 ఫిబ్రవరి 2025


## అందుబాటులో ఉండాలి.. రోగులకు సేవలందించాలి

### రామాయణపేట. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ

### : కలెక్టర్ రాహుల్ రాజ్







రామాయణపేట మేజర్ న్యూస్ : వైద్యులు అందుబాటులో ఉండాలని, రోగులకు సేవలందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. రామాయంపేట సి.హెచ్ .సీ, ను కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలోని మందులు అందించే గది, రక్త పరీక్షల చేసే ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూం ను, పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. , ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. కలెక్టర్ వెంట వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళాబృందం అవగాహన



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద తెలంగాణ సాంస్కృతిక సారథి మొగిలిపాక స్నేహ బృందం ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగం,పరిసరాల పరిశుభ్రతపై ఆదివారం ప్రజలకు అవగాహన కల్పించారు.కళాకారులు కందుకూరి శంకర్ బాబు,ఎలగందుల భాస్కర్,ఠాకూర్ మనోహర్ సింగ్,పాతపల్లి సౌమ్య,తీగుళ్ళ అరుణ,ఎమ్మార్పీఎస్ నాయకులు చింతకింది పర్శరాములు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పుష్ప సినిమా తలపిస్తున్న అక్రమ కల్ప రవాణా స్మగ్లింగ్

- *పచ్చని చెట్లపై గొడ్డలి వేటు*
- *ప్రభుత్వ సెలవు దినాల్లో ఏదేచ్ఛగా రవాణా చేస్తున్న అక్రమార్కులు*
- *చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత శాఖ అధికారులు*





రేగోడు మేజర్ న్యూస్: పుష్ప సినిమాను తలపిస్తున్న అక్రమ కల్ప రవాణా స్మగ్లింగ్.. ప్రభుత్వ సెలవు దినాల్లో మండల కేంద్రమైన రేగోడుతో పాటు రేగోడు మండలంలో అక్రమ కల్ప రవాణా ప్రభుత్వ కార్యాలయాల ముందు నుండే వాల్టా చట్టానికి విరుద్ధంగా జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ట్రాక్టర్లలో, కల్ప రవాణా చేసి ఒకచోట డంపింగ్ చేస్తూ ప్రభుత్వ సెలవు దినాలలో, పగలు రాత్రి తేడా లేకుండా లారీల్లో పైన టాపర్ వేసి, మరి కొన్ని లారీల్లో ఎదేచ్ఛగా కల్ప రవాణా చేస్తున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వ సెలవు దినాలు వస్తే ఓవర్ లోడ్ తో అక్రమ కల్ప రవాణా స్మగ్లర్లకు మూడు పూలు ఆరు కాయలుగా మారింది. గత కొన్ని నెలలుగా ఈ దందా నడుస్తున్న అధికారుల జాడ ఎక్కడా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. చెట్లను నరికి వేయాలంటే సంబంధిత శాఖ కార్యాలయంలో తగు రుసుము చెల్లించి, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే చెట్లు నరికివేత, రవాణా వే బిల్లు తీసుకొని కల్ప రవాణా చేయాలి అని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. అక్రమార్కులు ఒక రవాణా వే బిల్లు పై పదుల సంఖ్యలో అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపనులు ఉన్నాయి. జిల్లా అధికారులు స్పందించి అక్రమ కల్ప రవాణాను అరికట్టి పర్యావరణాన్ని రక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రమేష్ వివరణ కోరగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నాగ్దార్ గ్రామానికి చెందిన వ్యక్తి రేగోడు మండలంలోని తండాల్లో, గ్రామాల్లో చెట్లను కొని కల్ప వ్యాపారం చేస్తున్నాడని, ప్రజలు చెట్లను అమ్మడం తప్పు అయితే కొనడం కూడా తప్పే అని అన్నారు. చెట్లు నరకడానికి తహసిల్దార్, ఆర్ఐ లు పంచనామ చేయాల్సి ఉంటుందని అన్నారు. గత నెల జనవరి 12వ తారీకు నుండి ఇప్పటివరకు ఫిబ్రవరి రెండో తారీకు వరకు ఫారెస్ట్ శాఖ నుండి రవాణా కోసం ఎన్ని అనుమతులు ఇచ్చారని ప్రశ్నిస్తే, మూడు అనుమతులు ఇచ్చి ఉండవచ్చని అన్నారు. ఈరోజు ఆదివారమైన రవాణా కోసం అనుమతి ఇచ్చారా అని ప్రశ్నించగా, అతను ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నాడు పర్మిషన్ లెటర్ తయారవుతుందని అన్నారు. సెల్ఫ్ పర్మిషన్ కోసం ఆధార్ , రేషన్ కార్డు పాన్ కార్డు, ఫోన్ నెంబర్ తో ఆన్లైన్ లో అప్లై చేసుకొని రవాణా చేయవచ్చని అన్నారు. ఎన్ని చెట్ల ,ఎన్ని గన్ ఫీట్లు, ఎన్ని టన్నులు అనుమతులు ఇస్తారని నేటి దినపత్రిక సూర్య-మేజర్ న్యూస్ ప్రశ్నించగా, నాకు మా ఎఫ్ఆర్ఓ నుండి ఫోన్ వస్తుందని ఫోన్ కట్ చేసి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సమాధానం దాటవేశారు. ఎఫ్ఆర్ఓ వికాస్ కు ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణా గౌడ్

**: క్యాలెండర్ ఆవిష్కరణకు హాజరైన రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రం దుర్గా గౌడ్**



కౌడిపల్లి మేజర్ న్యూస్: గౌడన్నల కోసం అహర్నిశలు పోరాడుతనానీ వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నావంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆదివారం మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర క్యాలెండర్ ఆవిష్కరణ లో భాగంగా మెదక్ జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణా గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రం దుర్గా గౌడ్ హాజరయ్యారు. నూతనంగా ఎన్నుకోబడ్డ జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ ని శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది. అనంతర%శీ% రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏకగ్రీవంగా
ఎన్నుకోబడ్డ జిల్లా అధ్యక్షుడు కృష్ణ గౌడ్ ని ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా స్థాయిలో కూడా అధ్యక్ష పదవి గురించి అందరి తో చర్చించిన సమయంలో కృష్ణ గౌడ్ పేరు రావడంతో, సంగ%శీ% లో
ఎవరికి సమస్యలు వచ్చినా అందుబాటులో ఉండి వారికి తోడు ఉండడం గమనించామని అందుకే ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షునికి ఎన్నుకోవడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు కృష్ణగౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బరువు బాధ్యతలు అప్పగించి నన్ను ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడు పదవి కట్టబెట్టి నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అంతేకాకుండా ఎల్లవేళలా సంఘానికి సేవకున్నిలా పనిచేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా గౌడ్, కౌడిపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు పుండరీకం, పాపన్నపేట మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గౌడ్, మహేష్ గౌడ్, ఓ రమేష్ గౌడ్ , మనేపల్లీ సిద్ది రాములు గౌడ్,దేవులపల్లి చంద్రం గౌడ్, లచ్చా గౌడ్ , నర్సాపూర్ మండల అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ , మదాస్ కిస్తగౌడ్, జిల్లా లోని ఆయ మండలాల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొప్పులపల్లి లో ప్రారంభమైన శ్రీ రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ




తూప్రాన్ :మేజర్ న్యూస్ : మాసాయిపేట మండలం కొప్పుల పల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో ప్రారంభమైన రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు. శనివారం రోజు విగ్రహాలకు పూజలు నిర్వహించి, ఆదివారం రోజు హెూమము, కుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గౌడ సంఘం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అంగ రంగ వైభవంగా మంబోజిపల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం

మెదక్ / కౌడిపల్లి మేజర్ న్యూస్: మెదక్ మండలం మంబోజిపల్లి శివారులో గల శ్రీ మల్లన్న స్వామి దేవాలయంలో ఆదివారం నాడు శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా వేద మంత్రాలతో ఆలయ వ్యవస్థ వంశపారంపర్య అర్చకులు, ఆలయ నిర్వాహకులు మల్లన్న స్వామి మరియు రాజు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
మొదటి రోజు జాతర మహోత్సవం లో భాగంగా స్వామివారి కల్యాణ





మహోత్సవం నిర్వహించారు. ఉదయం 5:30 నుండి దిష్టి కుంభము , ఆలయ సంప్రోక్షణ అఖండ జ్యోతి ప్రజ్వలన, బ్రహ్మ కలశ స్థాపన, గణపతి పూజ, నవగ్రహ పూజ అనంతరం శ్రీ స్వామివారి విశేషంగా గంగ యమునా సరస్వతి పుణ్య నదుల జలాలతో ఏకాదశ రుద్రాభిషేకము సహస్ర బిల్వార్చన జరుగుతుందని ఇదేరోజు సాయంత్రం బండ్లు ఊరేగింపు ఉంటుందని కూడా అన్నారు. స్వామివారి కల్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మల్లికార్జున స్వామి కృపను పొందారనీ ఈ సందర్భంగా తెలియజేశారు. కోరికలు తీర్చే మల్లన్న స్వామికి మొక్కలు తీర్చుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పద్మశ్రీ పురస్కార గ్రహీతకు పాలాభిషేకం



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: మూడు దశాబ్దాల అణగారిన వర్గాల హక్కులకై సుదీర్ఘ పోరాటానికి గుర్తింపు పొందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గుర్తించి పద్మశ్రీ పురస్కారం ప్రకటించిన సందర్భంగా కుకునూరుపల్లి మండల పరిధిలోని చిన్న కిస్టాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు సోమి కరుణాకర్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల బిజెపి అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అణగారిన వర్గాలకు అండగా ఉంటూ అన్ని విధాలుగా సముచిత స్థానం కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు తన్నీరు యాదగిరి,మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి పాపగౌని సదానంద్,యువసేన యూత్ అధ్యక్షులు సంతోష్, ప్రవీన్,పాపిగారి అర్జున్, ఉప అధ్యక్షులు హరిబాబు,ఎర్రోళ్ల బాల్ నరసయ్య, లింగాల కనకయ్య, విష్ణు,భరత్,రాజు,కుమార్,బైరి రాజు, జూపల్లి మహేష్,శివాజీ యూత్ అధ్యక్షులు అభిలాష్ గౌడ్, సాయి కుమార్ పిచ్చేటి చందు,బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు చంద్రం,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# రైతు బీమా లాగా కూలి బీమా ప్రవేశ పెట్టాలి చేయాలి

**- ఉపాధి హామీ చట్టాన్ని అడుగడుగున ఉల్లంఘిస్తున్న కేంద్రం**
**- పనిదినాలని 100 నుండి 200 రోజులు కల్పించాలి.**
**- రోజుకు 600 రూపాయల వేతనాన్ని చెల్లించాలి.**
**- ఆత్మీయ భరోసా పథకానికి ఉపాధి హామీ షరతును ఎత్తివేయాలి.**
**: డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబాసి సంజీవ్**



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట్ ఉపాధి హామీ కూలీలకు పనివద్ద ప్రమాద భీమాను రెండు లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని,ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల పనిదినాలను 200 రోజులకు పెంచాలని, రోజుకు సగటున 600 రూపాయల వేతనాన్ని అందించాలని, ఉపాధి హామీ కూలీలకు భూమి కలిగిన వ్యవసాయ కూలీలకు ఇచ్చే రైతు భీమా మాదిరిగా ఉపాధి హామీ కూలీకి కూలీ భీమా ప్రవేశపెట్టాలని,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఉపాధి హామీ షరతును ఎత్తివేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబాసి సంజీవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలోని ఫిబ్రవరి 02, న జాతీయ 19 వ గ్రామీణ ఉపాధి హామీ కూలీల దినోత్సవ ప్రారంభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబాసి సంజీవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 740 జిల్లాలలో 7,86,927 గ్రామాలలో 14.55 కోట్ల ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన కుటుంబాలుంటే పనికి వెళ్ళేవారికి సంఖ్యపరంగా చూసుకుంటే 3లక్షల కొట్లు అవసరముంటే 2024బి25 బడ్జెట్ లో కేటాయించిన మాదిరిగానే 2025బి26 బడ్జెట్ లో 86 కోట్లు మించిపెంచకపోవటం పట్ల కూలీల పట్ల కేంద్రం సంవత్సరానికింత అన్యాయం చేస్తు సంవత్సరానికి ప్రతి కూలీ కుటుంబానికి 100 రొజుల పనిదినాలకు గాను కేవలం 41 రొజులు మాత్రమే కల్పిస్తూ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 53.07 లక్షల జాబ్ కార్డులుంటే 1.10 కోట్ల ఉపాధి కూలీలకు కేంద్రం 9800 కోట్లు అవసరముంటే కేవలం 4,416 కోట్లు మాత్రమే కేటాయించి కూలీలను ఉపాధి హామీ పనుల నుండి దూరం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ అత్మీయ భరోసాలో 20 రొజులు పనిచేసిన కుటుంబాలకు మత్రమే భరోసా ఇస్తామనే నిబంధనలను తీసివేయాలని, దిని వలన తక్కువ కుటుంబాలు మత్రమే అర్హత సాదించే అవకాశముందన్నారు. కనుక కూలీలకు ఉపాధి హామీ షరతును ఎత్తివేయాలని, కూలీలకు ప్రస్తూతం అమలుచేస్తున్న రెండు లక్షల ప్రమాద భీమాను 10 లక్షలకు పెంచాలని,ఉపాధి హామీ కూలీకి 600 వేతనాన్ని ఇవ్వాలని,పని కల్పించలేని పరిస్థితిలో కూలీలకు నిరుద్యోగ భృతి చెల్లించాలని,ఉపాధి హామీ కార్డులను తొలగించకుండా ఉపాధి హామీని కూలీలకు హక్కుగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ సిద్ధరాములు, సిఐటియు బాలమణి, లక్ష్మా గౌడ్, సిద్ధ రాములు, వెంకట్, శ్రీనివాస్ గౌడ్, సిద్దయ్య, జీవన్ గౌడ్ కిష్టయ్య, తలహా, ఇమామ్, జుబేర్, రాజు, పోచమ్మ, జమున, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం శ్రీ శివ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు ఈ జయంతి ఉత్సవాల్లో పద్మ సుభాష్, బొద్దుల వెంకట్ నారాయణ, బొద్దుల రమేష్ బాబు, భూపతి గోవర్ధన్,బొద్దులశేఖర్,ఇదునూరి రాజు,పిచ్చేలక్ష్మీనారాయణ,మాసినినాగరాజు,పాడెపు వెంకటేశం, బొద్దుల సత్యం, బొద్దుల సాయి,సంబసత్యం పద్మశాలి కుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు భారం మోపే బడ్జెట్ గా ఉంది: సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి కే నర్సమ్మ

కొల్చారం మేజర్ న్యూస్: కేంద్ర బీజేపీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ 2025 వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టినది కార్పొరేట్లకు రాయితీలు పేదలకు భారాలు మోపే బడ్జెట్ గా ఉందని సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ అన్నారు.కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ పేదలను విస్మరించిన బడ్జెట్ ను వ్యతిరేకించినకేంద్ర బడ్జెట్50 , 65,345 లక్షలకోట్ల బడ్జెట్ లో గ్రామీణ పేదలకు రాయితీలను కట్ చేసి బడా కార్పొరేట్లకు రాయితీలను ఇచ్చింది .పేదలకు రైతాంగానికి సబ్సిడీలను వదిలించడాన్ని ఆమె మండిపడ్డారు. తెలంగాణ ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లను మాత్రమే బడ్జెట్లో చూపింది ఆహార భద్రతకు పెద్ద ఎత్తున కోత విధించింది. గత సంవత్సరం బడ్జెట్లో 2.75 కోట్లు కేటాయించగా ఏ బడ్జెట్లో 2.4 కోట్లకు కుదించింది. ఇది దేశంలో ఉన్న 24 కోట్ల రేషన్ కార్డుల లబ్ధిదారులకు కోలుకోవాలని దెబ్బ తగిలిందన్నారు. యూరియా సబ్సిడీని గత బడ్జెట్లో 1.19 లక్షల కోట్లు కేటాయించిన ప్రభుత్వం 1.18 లక్షల కోట్లకు కుదించింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇండ్ల నిర్మాణం చేయడానికి గత బడ్జెట్లో 54,500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 32,486 కోట్లకు కుదించింది. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కేటాయింపులు సంక్షేమ విద్యార్థుల స్కాలర్షిప్లు , ఫీజు రియంబర్స్మెంట్, సామాజిక పింఛన్లు ,అంగన్వాడీ కేంద్రాలకు నిధుల కేటాయింపు వంటి వాటి ఊసే లేదన్నారు. గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరాకు గత బడ్జెట్లో 70 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈసారి 67 వేల కోట్లకు కుదించిందన్నారు.మరొక పక్క ప్రభుత్వ భూములు అమ్మకం ద్వారా 10 లక్షల కోట్లను ఆదాయం సమకూర్చుకుంటామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి



నిర్మల సీతారామన్ ప్రకటించడం ఆందోళన కలిగించే అంశం అన్నారు. తక్షణమే ఈ ప్రతిపాదనలో వెనక్కి తీసుకొని సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## లక్ష డప్పుల వేలగొంతులు వాల్ పోస్టర్ విడుదల



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు వేలగొంతులు మహా ప్రదర్శన సభకు పార్టీలకు అతీతంగా మాదిగలు తరలిరావాలని,కుకునూరుపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిన్నరాజీగాని కిషన్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకుల సమక్షంలో లక్ష డప్పుల వేలగొంతులు వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ,కోట్లాది మంది ప్రజల ఆకాంక్ష,ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతులు మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శన సభకు కుకునూరుపల్లి మండల పార్టీలకు అతీతంగా మాదిగలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు బూరుగు యాదగిరి,చిన్నరాజీగాని నరేష్,మల్లి స్వామి,చిన్నరాజీగాని మధు, మండల ఉపాధ్యక్షులు బండారి మల్లేశం,బూరుగు రాజు,ప్రధాన కార్యదర్శి ఏలేశ్వరం నాగరాజు,గ్రామ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు గ్రామ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ అంకెల గారడి లాగా ఉంది : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ కొల్చారం బీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ లాగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ ఎద్దేవా చేశారు. బడ్జెట్ రైలుకు అనేక ఇంజన్లు ఉన్నాయని దీంతో అది కాస్త పట్టాలు తప్పిందని అన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం పేదరికం నిరుద్యోగం వంటి తీవ్రమైన సమస్యలు ఉండటంతో పాటు రోడ్లు నీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. నిరుద్యోగులు మహిళలు ఇలా అన్ని రంగాల వారికి మరోసారి కేంద్ర బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. కేవలం బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రానికి బడ్జెట్లో పెద్దపీట వేయడం కచ్చితంగా రాజకీయ ప్రయోజనాల కోసమేనని అన్నారు. మెదక్ జిల్లాలో రైలు రోడ్లు నిర్మాణానికి ఉపాధి రంగాల ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ప్రజలను మోసం చేసిందని అన్నారు. దేశంలో అధిక జనాభా కలిగి ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడితే తమ జీవితాల్లో వెలుగులు నింపుతాయనుకుంటే బిజెపి ప్రభుత్వం ప్రజలను మళ్లీ చీకటి లోకి నెట్టేలా బడ్జెట్ ఉందని అన్నారు. ఎన్నడూ లేనిది వ్యవసాయ



రంగాలపై రైతులపై కేంద్ర ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తున్నదని అన్నారు. ఈ బడ్జెట్ సంపన్నులకు కొమ్ముకాసేలా ఉందని అన్నారు.

## పేట మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం పెద్ద శంకరంపేట లో ఎన్నుకున్నారు.. మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులుగా బుగుడాల సాయిలు పటేల్ ఉపాధ్యక్షులుగా గంగన్న గారి సుభాష్ పటేల్.. కార్యదర్శిగా రాధాకృష్ణ పటేల్.. కోశాధిహారిగా రాయిని రాములు పటేల్.. సంయుక్త కార్యదర్శిగా ఎల్లయ్య.. పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల మున్నూరు కాపు సంఘం బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న నగలు అప్పగించిన తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : బంధువుల ఫంక్షన్ కు వచ్చి బంగారం నగలను పోగొట్టుకున్న మహిళకు పోలీసులు సిసి కెమెరాలు సాయంతో కష్టపడి పోగొట్టుకున్న నగలను అప్పగించారు, వివరాలలోకి వెళ్తే హైదరాబాద్ బాలాజీ నగర్ చెందిన గర్గుల శిరీష శనివారం రాత్రి 8 గంటలకు పోలీసులు అప్పగించారు బ్రాహ్మణపల్లికి మున్సిపాలిటీ పరిధిలో ఫంక్షన్ కి హాజరు అవ్వడానికి వచ్చి దాదాపు ఏడు తులాల బంగారం మరియు వెండి పట్టగొలుసులు నర్సాపూర్ చౌరస్తా వద్ద పోగొట్టుకొనగా తూప్రాన్ పోలీసులను సంప్రదించగా తూప్రాణ పిఎస్ క్రైమ్ కానిస్టేబుల్ అయిన కృష్ణ, సురేష్, రాజు, దుర్గేష్ లు కెమెరాల సహాయంతో అట్టి బంగారు నగలను గుర్తించి అట్టి నగలను శిరీష తూప్రాన్ డిఎస్పి ద్వారా అందించడం జరిగింది. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన తూప్రాన్ పిఎస్ క్రైమ్ కానిస్టేబులను తూప్రాన్ సిఐ రంగా కృష్ణ ఎస్సై శివానందం మరియు తూప్రాన్ డిఎస్పి అభినందించారు.

## టిఆర్ఎస్ కీలక నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరిక.



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణానికి చెందిన టిఆర్ఎస్ కీలక నేతలు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేలు గౌడ్ సమక్షంలో ఆదివారం రామాయంపేట మాజీ జడ్పీటీసీ, మాజీ ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగిరి తో పాటు, మాజీ కౌన్సిలర్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజవాడ నాగరాజు చింతల యాదగిరి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మైనంపల్లి హనుమంతరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఫిబ్రవరి రెండవ వారం రామాయంపేట లో భారీ సభ ఏర్పాటుచేసి రామాయంపేట,నిజాంపేట్ మండలం,రామాయంపేట మున్సిపల్ లో ని పలువురు నాయకులు,కార్యకర్తల చేరికలు ఉంటాయని తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు, అధిష్టానం పెద్దలు, మరియు రామాయంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సమక్షంలో లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు తెలిపారు.

## ఏడుపాయల లో భక్తుల సందడి





పాపన్నపేట మేజర్ న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గా భవాని మాత ఆలయం ఆదివారం ఉదయం నుండి భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మంజీరా నది పాయల్లో స్నానాలు ఆచరించారు అమ్మవారిని దర్శించుకున్నారు. రద్దీ ఎక్కువగా ఉండడంతో అమ్మవారి దర్శనానికి కొంత సమయం పట్టింది.కొంత మంది భక్తులు అమ్మవారికిఅమ్మవారికి ఓడి బియ్యం పోసి తలనీలాలు,బోనాలు సమర్పించి వివిధ రూపాలలో తమ మొక్కులు చెల్లించుకున్నారు. డోలు వాయిద్యాలతో డప్పు చప్పుళ్ల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. కోరికలు తీర్చే తల్లిగా భావించి చల్లగా చూడు దుర్గమ్మ అంటూ భక్తులు వేడుకున్నారు ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండ ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ రవి కుమార్ ప్రతాపరెడ్డి శ్యామ్ బ్రహ్మచారి తదితరులు ఏర్పాట్లు చేశారు. పాపన్నపేట పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# 13వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దాం

✦ అందరి సహకారంతో అభివృద్ధి సాధ్యమైంది ✦ ఓటేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం ✦ ఐదేండ్లలో రూ.6కోట్లతో అభివృద్ధి పనులు ✦ సొంత నిధులతో 3 కమ్యూనిటీ హాళ్లు, 5 గణేష్ మండపాలు, రోడ్లు, సీసీ కెమెరాలు ✦ అనునిత్యం ప్రజలతో మమేకమై ఉన్నాం ✦ నమ్మి టికెట్ ఇచ్చి గెలిపించిన కాటా మేలు మర్చిపోలేం ✦ కౌన్సిలర్ గా నేను నిర్వహించిన బాధ్యతలు సంతృప్తినిచ్చాయి. ✦ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : **తాజా మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి.**
















అమీన్ పూర్ మేజర్ న్యూస్:ఒకప్పుడు మట్టి రోడ్లు, డ్రైనేజీ సమస్యలున్న కాలనీలకు ఐదేండ్లలో కొత్త రూపు తీసుకుని వచ్చామని అమీన్ పూర్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ లావణ్య శిశిత రెడ్డి అన్నారు.కౌన్సిలర్ గా గెలిపించిన వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కుని సుమారు రూ.6 కోట్ల ప్రభుత్వ నిధులతో పాటు తమ స్వంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని అమీన్ పూర్ మున్సిపాలిటీ 13 వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి అన్నారు. ఎక్కువ విద్యావం తులు, సాఫ్ట్ వేర్ ఉద్యోగులు






నివాసం ఉంటున్న 13వ వార్డులో ప్రజల ఆశీర్వాదంతో, అందరి సహకారంతో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఐదేండ్లు తమ హయాంలో జరిగిన ప్రగతి ప్రస్థానాన్ని వివరించారు. . ప్రభుత్వం ద్వారా వచ్చిన రూ. 6 కోట్ల నిధులతో వార్డు పరిధిలోని మల్లారెడ్డి కాలనీ, ఎస్ఎల్ఎన్ హెూమ్స్, రాజరాజేశ్వరి నగర్, సృజన లక్ష్మి నగర్, దివ్య శ్రీ కాలనీ లలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లతో పాటు ఇంటింటికీ తాగునీరు సౌకర్యాలను కల్పించామన్నారు. తమ వార్డు ప్రజలతో పాటు మున్సిపా లిటీ పాలకమండలి, అధికారులు అందరి సహకారంతో ఈ అభివృద్ధి సాధ్యమైందని స్పష్టం చేశారు. సొంత నిధులతో కార్యక్రమాలు.. వార్డు అభివృద్ధికి ప్రభుత్వం అందించిన నిధులతో పాటు ప్రజల మౌలిక వసతుల కల్పనలో తమ సుమారు రూ.70 లక్షలకు పైగా స్వంత నిధులను ఖర్చు పెట్టినట్లు లావణ్య శశిధర్ రెడ్డి తెలిపారు.

రూ.16 లక్షలతో మల్లారెడ్డి కాలనీలో, రూ.15 లక్షలతో సృజన లక్ష్మి నగర్ లో, రూ.7 లక్షల భరత్ నగర్ లో కమ్యూనిటీ హాళ్లు, ఎస్ఎల్ఎన్ కాలనీలో రూ.4.5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు కాలనీల్లో భద్రత కోసం పలు చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు.చేసినట్లు తెలిపారు. వార్డు ప్రజల సహాయ సహకారాలతో పారిశుధ్యంలో వంద శాతం ప్రగతిని సాధించమన్నారు. వర్షాకాలంలో డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్తు సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు కాలనీలలో పర్యటించి సమస్య లను






తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసు కున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందించిన నిధుల తోడ్పాటుకు తోడు



తమ సొంత నిధులను సైతం వెచ్చించి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని ఆమె స్పష్టం చేశారు. కాటా శ్రీనివాస్ గౌడ్, కాటా సుధా మేలు జీవితంలో మ-రువం.. 13వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ టికెట్ కేటాయించి ప్రోత్సహించిన పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ మేలు జీవితంలో మరిచిపోలేమని ఆమె తెలిపారు. ఎప్పటికప్పుడు కాటా దంపతులు తమ విలువైన సలహాలు సూచనలు అందిస్తూ కాలనీ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించారని కొనియాడారు. కౌన్సిలర్ గా కాంగ్రెస్ టికెట్ కేటాయించి గెలిపించడమే కాకుండా తన భర్త శశిధర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు కట్టబెట్టారని గుర్తు చేశారు. మా మీద వారు పెట్టుకున్న నమ్మకాన్ని జీవితంలో వమ్ము చేయమని కాటా దంపతుల అడుగు జాడల్లో పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేస్తామన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం మహిళలకు రాజకీయాల్లో



అవకాశం కల్పిస్తున్న కొన్ని చోట్ల మహిళలు ఇంటికే పరిమితం అవుతున్నారని కానీ నేను నా భర్త శశిధర్ రెడ్డి తోడ్పాటు తో ప్రజా ప్రతినిధిగా అభివృ ద్ధిలో భాగస్వామ్యురాలిని అయ్యాయని ఆనందం వ్యక్తం చేశారు. తనకు ప్రజా ప్రతినిధిగా అవకాశం కల్పించిన వార్డు ప్రజలతో పాటు అభివృద్ధిలో సహకరించిన మున్సిపల్ పాలక మండలి కి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇష్టపడి చదవండి సక్సెస్ మీ వెంటే వస్తుంది: మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి.

**● చదువుతోపాటు జ్ఞానాన్ని పెంపొందించుకోండి. ● మీరు చదువుతున్న కాలేజీకి మీరే అతిథిగా రావాలి - ఐఐటి ప్రొఫెసర్ డా " హిమబిందు .● ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా జూనియర్ కళాశాల కృష్ణవేణి క్యాంపస్ లో ఉల్లాసంగా ఫేర్వెల్ డే ● అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.**

పటాన్ చెరు మేజర్ న్యూస్: ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివితే సక్సెస్ మీ వెంటే వస్తుందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా విద్యా సంస్థలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫేర్వెల్ డే పార్టీకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు కష్టపడి పిల్లల్ని చదివిస్తారు పిల్లలు ఇష్టపడి చదివినప్పుడు విజయం అనేది వస్తుంది, పిల్లాడి విజయం చూసి తల్లిదండ్రులు ఆనందంతో తమ పిల్లవాడు విజయం సాధించినందుకు పలువురితో తమ ఆనందాన్ని పంచుకుంటారు. ఇష్టా కాలేజ్ యాజమాన్యం విద్యార్థుల సక్సెస్ కోసం ఎంతో కృషి చేస్తుందని విద్యార్థులకు చదువులతో పాటు ఇతర రంగాలపై శిక్షణ ఇస్తుందని అన్నారు. మనిషి యొక్క ఎదుగుదల విద్యార్థి గా ఉన్నప్పటినుండే ఎదుగుదల మొదలవుతుందని తాను చదివిన విద్య తనకు ఎంతగానో ఉపయోగపడే విధంగా సక్సెస్ లో అందిస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టపడి చదవండి కష్టపడి కాదు





ఇష్టపడ చదివిన చదువులో ఆనందం ఉంటుంది కావున ప్రతి ఒక్క విద్యార్థి మంచి సక్సెస్ గా కావాలని తన హృదయపూర్వకంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఐఐటి - హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ ఒక విద్యార్థి తన సక్సెస్ను అందుకున్నప్పుడు తన తల్లిదండ్రుల్లో ఉన్న ఆనందం అంతా ఇంతా కాదు అని తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లలు బాగుపడాలని రేయనకా పగలనకా కష్టపడి తమ పిల్లవాడిని మంచి విద్యను అందించే కళాశాలలో చేర్పిస్తారు విద్యార్థులు చక్కగా చదువుకొని విజయం సాధించాలి తాను ఐఐటి ప్రొఫెసర్ గా ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందని నా ఈ సంతోషానికి గల కారణం నా యొక్క తల్లిదండ్రులు వారి యొక్క కష్టం నన్ను ముందుకు తీసుకువెళ్లింది. ఐఐటీలో ప్రవేశం రావాలి అంటే చాలా కష్టపడాల్సి వస్తుంది నేను నా యొక్క విద్యను ఇష్టపడి చదివాను నా యొక్క తండ్రి ఒక ఆటో డ్రైవర్ నన్ను ఉన్నంత చదువులకు చదివించడానికి చాలా కష్టపడ్డారు. నాకు నా కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుంది. మనం చదువుతో పాటు మన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. చదువు ఒక్కటే కాదు చదువుతో పాటు జ్ఞానం లేకపోతే మనము ఏ రంగంలోనూ రాణించలేము ఇష్టా కాలేజ్ యజమాన్యం తమ విద్యార్థులకు చదువుల్లో పాటు ఇతర రంగాల్లో రాణించడానికి సివిల్స్ కోచింగ్ ఇవ్వడం మరియు నేవీ ఎయిర్ ఫోర్స్ నేవీ లాంటి ఉద్యోగాలకు ఇప్పటి నుండే విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం. విద్యార్థులు ఇలాంటి అవకాశాలు అందిపుచ్చుకొని విజయం సాధించాలని అన్నారు.





ఇష్టా కాలేజ్ యజమాన్యం వారి యొక్క కళాశాల ఫేర్వెల్ డే పార్టీకి నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. డిఎస్పి పటాన్ చెరు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్ తో పాటు ఎన్డీఏ ఆర్మీ నేవీ కోర్సులు ఇంటర్ నుంచి అందించడం చాలా గొప్ప విషయం అని అన్నారు విద్యార్థులు ఇప్పటినుంచి భారతదేశానికి సేవ చేసే దిశగా విద్యార్థులను తయారు చేస్తున్న ఇష్టా విద్యాసంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఆయన చేతుల మీదుగా ఎన్డీఏ విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఐటి చుక్కారామయ్య ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట,డైరెక్టర్ వినోద్ కుమార్ , అకాడమిక్ డీన్ ప్రేమ్ కుమార్,ప్రిన్సిపాల్ దీప ,సంగారెడ్డి బ్రాంచ్ ప్రిన్సిపల్ రవికిరణ్ రెడ్డి,అకాడమిక్ ప్రిన్సిపల్ సుధాకర్, మరియు అతిథులు గా కృష్ణవేణి స్కూల్స్ డైరెక్టర్ నాగరాజు , అవినాష్ కాలేజీ ప్రిన్సిపాల్ జి వెంకటేష్ మరియు ఇష్టా కళాశాల అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# శ్రీ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి & ఎమ్మెల్యే

కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ఆదివారం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిధులు గా హాజరయ్యారు గౌడ సంఘం సభ్యులు అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు . అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . హరీష్ రావు సునీత లక్ష్మారెడ్డి లను గౌడ సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు జరిగింది. అనంతరం విలేకరులతో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే ఆలయాలకు పెద్దపీట వి విషయాన్ని గుర్తు చేశారు . బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల దశా దిశను మార్చామని అన్నారు. ప్రత్యేకంగా ఆలయాలకు నిధులు కేటాయించి ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించమన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం యావత్ తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిందన్నారు. కరోనా కాలంలో రైతుబంధు విపత్కర పరిస్థితులను ఎదుర్కొని ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు రైతుబంధు వేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రేపు మాపు అంటూ కాలం దాటవేస్తుందని ఎద్దేవా చేశారు . ఎన్నికల కోసం కొత్త నాటకాలు కాంగ్రెస్ ప్రభుత్వం మారుతుందని జనవరి 26న రైతు ఖాతాల్లో రైతు భరోసా టకి టకి పడుతుందని ముఖ్యమంత్రి చెప్పినప్పటికీ నేటికీ టకీ లేదు టికీ లేదు అని ఎద్దేవా చేశారు . పథకాల అమలులో ఎన్నికలను అడ్డం పెట్టుకొని సరికొత్త డ్రామాలు లేవదీస్తుందని ధ్వజమెత్తారు. పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల పక్షాన



పోరాటాలు చే స్తుందని ఆయన హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్, మాజీ ఎంపీటీసీలు సారా స్వప్న కిషోర్ గౌడ్, శంకర్ గౌడ్ , అంజాగౌడ్ ,పెంట గౌడ్, సారా ప్రతాప్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్, మాజీ సిడిసి చైర్మన్ దుర్గారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కవిత, మాజీ సర్పంచ్ ఎల్లం, సాయ గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ మన్సూర్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, నాయకులు మహిపాల్ రెడ్డి , కొండల్ రెడ్డి , కిరణ్ గుప్తా , బెస్త లక్ష్మణ్ , అమర్ సింగ్ రాథోడ్, తిమ్మాపూర్ గ్రామ గౌడ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి విగ్రహ, శిఖర ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం...

## - పాల్గొన్న మన భీన్ ఫౌండేషన్ చైర్మన్ ఎంఏ ముఖీమ్.



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం ఎల్లారం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ మరియు శిఖర ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మనభీన్ ఫౌండేషన్ చైర్మన్ ఎంఏ ముఖీమ్, మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆత్మకూరు నాగేష్, సిందోల్ వినోద్ కుమార్ మన భీన్ ఫౌండేషన్ సదాశివపేట అధ్యక్షులు పాల్గొని ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మన భీన్ ఫౌండేషన్ చైర్మన్ ముఖీమ్ మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో సస్యశ్యామలంగా ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని ఆ దేవుని ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మన భీన్ ఫౌండేషన్ సభ్యులు మునిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిలపై కాంగ్రెస్ పార్టీ చిన్నచూపు

## : బిఆర్ఎస్ పార్టీ నాయిని ఉదయ రంజన్ గౌడ్



తూప్రాన్ మేజర్ న్యూస్ : మండలంలోని కోచారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయిని ఉదయ్ రంజన్ గౌడ్, మాట్లాడుతూ కులగణన చేసి బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు కాలయాపన చేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలం వెళ్ళదీస్తున్నారని 55.85 శాతంగా తేలిన బిసిల ఓట్లు దండుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పన్నాగమని బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్. త్వరలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి బిసిలకు 42% రిజర్వేషన్ తీర్మానం చేసి కేంద్రానికి పంపినా కేంద్రం ఈ తీర్మానానికి ఆమోదం తెలిపే అవకాశాలు లేవని తెలియజేశారు. దీనికి కారణం కేంద్ర ప్రభుత్వం కులగణనకి వ్యతిరేకంగా ఉండడం, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇప్పటివరకు కులగణన చేయకపోవడమని పేర్కొన్నారు, రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని గతంలో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని న్యాయ పరంగానూ చిక్కులు తప్పవని అన్నారు. ఇవన్నీ తెలిసినా,కేంద్రం ప్రభుత్వంతోనే సైకత లేదని మద్దతు తెలపదనే విషయం తెలిసినా కూడా బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పథకం ప్రకారం కుట్ర చేసి లబ్ది పొందుదామని చూస్తుందని దుయ్యబట్టారు. మేము అసెంబ్లీలో తీర్మానం చేసి పంపామని, కేంద్రం ఆమోదించలేదని త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ చెప్పారు. కేంద్రం ఆమోదించలేదు కాబట్టి మేము మా పార్టీ తరపున బిసిలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని మిగతా పార్టీలు కూడా ఇవ్వాలని మభ్యపెట్టి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందే ప్రయత్నాలు చేస్తారని, కాని ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలందరూ తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలందరూ సిద్దంగా ఉన్నారని నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ పేర్కొన్నారు.

# తూప్రాన్ లో షటిల్ కోర్ట్ ప్రాంగణ ప్రారంభించిన

## : తూప్రాన్ సీఐ రంగకృష్ణ

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని నాలుగో వార్డులో స్థానిక నల్ల పోచమ్మ దగ్గర షటిల్ కోర్టు ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ పిల్లలు ఉల్లాసంగా ఆరోగ్యం అంతగా ఉండాలంటే ఇలాంటి ఆటలు పిల్లలకు ఎంతో అవసరమని అలాగే ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యం అంతగా ఉంటారు, చదువు ఎంతో అవసరము క్రీడలు కూడా అంతే అవసరం క్రీడారంగంలో కూడా పిల్లలు ఆడినప్పుడు ఉల్లాసంగా కనబడతారు అంతేకాకుండా పిల్లలకు చదవడం వల్ల సమయం దొరకదు కనీసం ఆదివారం అయినా ఇలాంటి ప్రదేశాలకు తీసుకొచ్చి ఉత్సాహపరచాలని తల్లిదండ్రులను కోరారు, ఈ కార్యక్రమంలో నెల్సన్ బాబు, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, గతంలో మనోహరాబాద్ లో పనిచేసిన సీఐ సంపత్ రెడ్డి మెదక్, చెలిమెల సత్యనారాయణ, మెదక్, తూప్రాన్ ఎస్సై శివానందం, మనోరహాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్, చిల్డ్రన్ స్కూల్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, డాక్టర్ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్టానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే : డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణను నిర్ల్యక్షం చేసిన కేంద్రం జనం చెవుల్లో 'కమలం' పూలు అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఎద్దేవా చేశారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ పట్ల వివక్ష స్పష్టంగా కనిపిస్తున్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో.. ఉద్యోగాల కల్పన విషయంలో బడ్జెట్లో ప్రతిపాదనలు ఏవీ కనిపించలేదు ఆరోపించారు. ఉపాధి కల్పన పరిశ్రమల ఏర్పాటు పై దృాఎష్టి సారించలేదు అని అన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల మాట ఇక మూలన పడ్డట్టే. దేశవ్యాప్తంగా రైతన్నలు కనీస మద్దతు ధర కోసం కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ.. రైతులకు కనీస మద్దతు ధరపై ఊసే లేదు అని అన్నారు. అంతా కార్పోరేట్ల అనుకూల బడ్జెట్ మాత్రమే మరీ ముఖ్యంగా తెలంగాణకు ప్రత్యేకంగా ఎక్కడా బడ్జెట్ కేటాయింపులు లేవు అని అన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ.. తెలంగాణ అభివృాఎద్ధిపై పైసా అదనంగా తీసుకురాకపోవడం దురదృాఎష్టకరం అన్నారు. మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ తదితర ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు కేంద్రం తన బడ్జెట్లో కనీస సహాయాన్ని ప్రకటించకపోవడం దురదృాఎష్టకరం అని అన్నారు. ప్రకటించిన 50,65,345 కోట్ల బడ్జెట్లో తెలంగాణ వాటా ఎంత? రాష్ట్ర బీజేపీ ఎంపీలు ప్రజలకు ఏం సమాధానం చెబుతారు? ప్రజల్లో ఎలా తిరుగుతారు? తన ప్రభుత్వం కూలిపోకుండా కాపాడుకునేందుకు మిత్రులని మచ్చిక చేసుకునేందుకే బీహార్, ఏపీ లాంటి రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిస్తున్నారు. అన్ని రాష్ట్రాలు అభివృాఎద్ధి చెందినప్పుడే.. దేశం అభివృాఎద్ధి చెందినట్లు అనేది మోడీ ప్రభుత్వం గుర్తు ఎరుగకపోవడం బాధాకరం. గత పదేళ్ల మోడీ సర్కార్ పని తీరును చూసినట్లైతే ఇది కార్మిక, కర్షక, ప్రజా జాతి వ్యతిరేక ప్రభుత్వమని స్పష్టమవుతోంది అని అన్నారు.

## హైదర్ నగర్ డివిజన్లో మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోనీ ఆంబీర్ చెరువు వాకింగ్ ట్రాక్ సుందరీకరణ చెరువులోకి ప్రగతి నగర్ డ్రైనేజీ నీరు వల్ల పేరుకుపోతున్న వ్యర్థాలను తొలగించుటకు చేపట్టే పనులను జిహెచ్ఎంసి ఏఈ రాజీవ్, వాకర్స్ తో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆంబీర్ చెరువు వాకింగ్ ట్రాక్ సుందరీకరణ చెరువు లోకి ప్రగతి నగర్ డ్రైనేజీ నీరు వల్ల పేరుకుపోతున్న వ్యర్థాలను తొలగించుటకు జేసిబి రప్పించి తక్షణమే వ్యర్థాలను తొలగించమని సూచించారు. అదేవిధంగా చెరువు వలన దోమల నివారణ కొరకు డ్రోన్ ను తెప్పించి చెరువులో మందు చల్లించి, ఆయిల్ సీడ్ బాల్స్ ను చెరువులు లో వేయించారు. ప్రతి రెండు రోజులకు ఒకసారైనా ఫాగింగ్ జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. అలానే పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృాఎష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృాఎష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా డివిజన్లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృాఎషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణపై,సవతి తల్లి ప్రేమ చూపిన తెలుగు ఇంటి కోడలు : లోక్ దళ్

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ఏదీ లేని అసలు ఉనికే లేని బీజేపీ కీ తెలంగాణ ప్రజలు 8పార్లమెంట్ సభ్యులను ఇస్తే, నేడు తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ లొ మొండి చేయి చూపించిన కేంద్రాన్ని ఎండగట్టాలని భారత జాతీయ లోక్ దళ్ పార్టీ, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. వుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు విమర్శచించారు. ఆదివారం కేంద్రం బడ్జెట్ పై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణాలో అసలు ఉనికే లేని బిజెపి కీ ప్రజలు 8మండి పార్లమెంట్ సభ్యులను ఇస్తే, ఇక్కడి అభివృాఎద్ధి కీ ఒక్కదూ శ్రమించక పోగా తెలుగు ఇంటి కోడలు, కేంద్ర ఆర్థిక మంత్రి



సైతం తెలంగాణ అభివృాఎద్ధి కీ అడ్డుతగులు తూ, ఏఒక్క పథకానికీ సంబంధించి, తెలంగాణ రాష్ట్రానికి నిధులు విడుదల చేయకపోవడం మోడీ కక్ష సాధింపు చర్య గా ప్రజలకుమతాలు, కులాల మధ్యలో వై వశమ్యాలు పెంచుతూ, దేవుళ్ళపేరుతో, గుడుల పేరుతో మోడీ, చేస్తున్న మోసాలు ప్రజలకు అర్థం అవుతున్నాయని, కేంద్ర స్థాయిలో పేరుకున్న ఎస్సి,ఎస్టీ, బీసీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలు బర్తె చేశాకేకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు వెళ్లాలని లోక్ దళ్ డిమాండ్ చేసింది.

## నేడు శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :నేడు జరువుకునే వసంత (శ్రీ) పంచమి సందర్భంగా శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో వేంచేసి యున్న శ్రీ సరస్వతి అమ్మవారికి ఉ.4.30 ని.లకు ప్రత్యేక అభిషేకము, అలంకరణ అనతరము అర్చనలు, ఉ.8.00 గం.ల నుండి సామూహిక అక్షరాభ్యాసములు, అన్న ప్రాసనల కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆలయ ఈవో ఎన్ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసములు నిర్వహించుకొనుటకు విచ్చేయు భక్తుల సౌకర్యాథము ఎలాంటి అసౌకర్యము కలుగకుండా టెంట్లు వేయడం, ప్రసాదములు, మంచినీరు వంటి ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.



## ఆర్థిక వృద్ధి మధ్య క్రిప్టో వృద్ధికి బడ్జెట్ 2025 ఆశావాదాన్ని రేకెత్తిస్తుంది

### : జియోట్టస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్

హైదరాబాద్, మేజర్న్యూస్ :యూనియన్ బడ్జెట్ 2025 వర్చువల్ డిజిటల్ అసెట్స్ను నేరుగా ప్రస్తావించకపోయినప్పటికీ, ఆర్థిక వృాఎద్ధి, స్టార్ట్-అప్ల ప్రోత్సాహం, మరియు పన్ను ప్రయోజనాలపై దృాఎష్టి పెట్టడం క్రిప్టో వంటి కొత్త పెట్టుబడి వర్గాలకు మద్దతు ఇస్తుంది. పన్ను ప్రయోజనాల వల్ల డిస్పోజబుల్ ఇన్కమ్ పెరగడం డిజిటల్ అసెట్స్లో పెట్టుబడిని ప్రోత్సహించి, మార్కెట్ నమ్మకాన్ని పెంచుతుంది.క్రిప్టో పన్నులపై మరింత సౌలభ్యమైన నియంత్రణ విధానాన్ని ఆశిస్తూ, పాలసీ మేకర్లతో నిరంతర పరస్పర చర్య చాలా కీలకం. డిజిటల్ ఫైనాన్స్ మరియు బ్లాక్చైన్లో భారత్ను నాయకుడిగా తీర్చిదిద్దడంలో మేము మా పాత్ర పోషించేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాం అని జియోట్టస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ అన్నారు.



## స్ఫూర్తి నింపిన స్లేట్ స్కూల్ 'సంపూర్ణత'..!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : ది స్లేట్ స్కూల్ వార్షికోత్సవ సందడి రవీంద్రభారతలో జరిగింది. దిపింతి(అబిడ్స్),జయలక్ష్మి(కర్మన్ఘాట్), సునిత ,సింపుల్ దయమ,తెఫ్నాత్ వేడుకను నిర్వహించారు. బాలల సంపూర్ణ వికాసమే లక్ష్యంగా అన్నిరంగాల్లో అభివృద్ధిని 360 డిగ్రీల్లో మార్పును చూపే లక్ష్యంగా ది స్లేట్ స్కూల్లో విద్యాబోధన ఉంటుందనే అంశాన్ని బాలలు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో వివరించారు. పేరెంట్స్కు కూడా తమ బాలలకు విద్యాబుద్ధులు నేర్పించే కొన్ని మెళకువలను తెలియజేయడం విశేషంగా చెప్పవచ్చు. స్లేట్ ది స్కూల్ డైరెక్టర్ వాసిరెడ్డి అమర్నాథ్ ముఖ్యఅతిథిగా హాజరై బాలలను అభినందించారు. బాలలను ,పేరెంట్స్కు శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో మల్లన్నస్వామి కళ్యాణం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి శ్రీకృాఎష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ మల్లన్న స్వామి ఆలయం లో 'మల్లన్న స్వామి కళ్యాణం' భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. బోనాల సమర్పణ, గొలుసు తెంపుట తది తర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై, స్వామివారి కల్యాణంలో పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు

## సంక్షేమ సంఘ భవనం ప్రారంభోత్సవం

### కాలనీకి అంకితం చేసిన కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలోని సాయి గణేష్ నగర్ కాలనీలో నిరంతర నిఘా కోసం త్వరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. సాయి గణేష్ నగర్ కాలనీలో నిర్మించిన కాలనీ సంక్షేమ సంఘం భవనాన్ని ఆదివారం కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో గతంలో కోటి యాభై లక్షలతో ట్రంక్ లైన్ , రెండు కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు .త్వరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృాఎష్టికి వస్తే పరిష్కరించనున్నట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ రాజ్, ప్రధాన కార్యదర్శి నరసింహారాజ్, విజయ కర్ణాకర్ ,ఆసిఫ్ , గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐడియాల్ కిచెన్ రెస్టారెంట్ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , నాయకులు పోతుల రాజేందర్ ,సుబ్బారావు, బాలు, కాశినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
3 ఫిబ్రవరి 2025

## సమాజానికి ఉపయోగపడే విద్యావేత్తలను తయారు చేయండి

**: భీరంగూడ లో ఐఐటి చుక్కారామయ్య ఇష్టా జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో పటాన్ చెరు డిఎస్పి పి. రవీందర్ రెడ్డి**






పటాన్ చెరు మేజర్ న్యూస్: రేపటి భావి భారత పౌరులుగా ఎదిగి సమాజానికి ఉపయోగపడే విద్యావేత్తలను ఈ సమాజానికి అందించాలని పటాన్ చెరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆకాంక్షించారు. బీరంగూడ లోని సాయి భగవాన్ కాలనీలో ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో పటాన్ చెరు డిఎస్పి రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐఐటి చుక్కారామయ్య ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోటా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డిఎస్పి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ చుక్కారామయ్య



ఐఐటి సంస్థలను ఏర్పాటు చేసి ఎందరినో భవిష్యత్తు తరాల ఇంజనీర్ల ను సమాజానికి అందించి ఐఐటి రామయ్య గా అందరికీ సుపరిచితులయ్యారని అన్నారు. ఐఐటి చుక్కా రామయ్య విద్యా సంస్థలు బీరంగూడ కు రావడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఈ కళాశాల మరిన్ని ఐఐటి, నీట్ ర్యాంకులను విద్యార్థులకు అందించాలని అలానే విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలని ఆశిస్తున్నాను అని అన్నారు. ఇష్టా విద్యాసంస్థలు అకాడమీ ప్రిన్సిపల్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ లో ఎంపీసీ, బైపిసి, ఎంఈసి, సిఈ సి, గ్రూపులతో పాటు ఐఐటి ,నీట్ ,ఎన్ డి ఏ ,సీఏ ,సివిల్స్ కోచింగ్ లు కూడా ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇష్టా విద్యా సంస్థల డైరెక్టర్ వినోద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రానికి చెందిన పాత్రికేయుడు బెజుగం సురేష్ ని ఆదివారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. సురేష్ తండ్రి బెజుగం గాంధీ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,నాయకులు లింగాల లక్ష్మణ్,బండి రమేష్,ఏల శేఖర్ బాబు,బిగుల్ల మోహన్,ప్రసాద్,రమేష్,భూమయ్య తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి టీచర్ కృష్ణవేణికి ఘనంగా సన్మానం



తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని ప్రథమ అంగన్వాడి కేంద్రం టీచర్ కృష్ణవేణి ఐసిడిఎస్ సూపర్వైజర్ అంగన్వాడి టీచర్లు ఘనంగా సన్మానించారు, సుదీర్ఘకాలం అంగన్వాడి టీచర్ గా పనిచేసి పదవి విరమణ చేయడంతో ఆదివారం సాయంత్రం అంగన్వాడీ టీచర్ కృష్ణవేణిని శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శివకుమారి, సెంటర్ పరిధి అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని పోత రెడ్డి పేట గ్రామానికి చెందిన రాచకొండ యాదగిరి 54 సంవత్సరాలు కుటుంబ సభ్యులతో కూడవెల్లి జాతరకు వెళ్లారు. తిరిగి రాత్రి 8:20 గంటల సమయంలో తన హీరో హెూండా హెచ్ఎఫ్ డీలక్స్ బండిపై ఇంటికి బయలుదేరగా మార్గమధ్యలో పోతరెడ్డి పేట గ్రామ శివారులో గల సబ్ స్టేషన్ వద్దకు చేరుకోగానే ఎదురుగా పంది రావడం వలన దాని తప్పించబోయి డివైడర్ కు గుద్దుకొని బైక్ మీద నుండి కింద పడిపోయినాడు. అతని తలకు వెనుక భాగంలో బలమైన రక్త గాయాలై ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. మృతుడికి ఇద్దరూ కుమార్తెలు ఉన్నారు. మృతుని భార్య రాచకొండ లక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్ఐ హరీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**: ఎస్సై నారాయణ**

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మత్తు పదార్థాలకు యువత మరియు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రాయికోడ్ ఎస్సై నారాయణ అన్నారు అది వారం నాడు స్థానిక పోలీస్ ఠాణాలో మాట్లాడుతూ మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు అలవాటు పడి యువకులు వారి యొక్క అమూల్యమైన భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని తెలిపారు అదేవిధంగా మైనర్లకు వాహనాలు ఇవ్వడంతో రోడ్డు మీదకు వచ్చి అనేక ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు అయిన వాళ్ళు యువతే ఎక్కువగా ఉన్నారని తెలిపారు అందుకని క్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో

**జిల్లా న్యాయమూర్తి దంపతులు**



బెజ్జంకి,సూర్యన్యూస్: జిల్లా న్యాయమూర్తి సాయి రమాదేవి శ్రీనివాస్ రావు దంపతులు ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దంపతులను ఆలయ అభివృద్ధి చైర్మన్ జెల్లా ప్రభాకర్,సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు లింగాల శ్రీనివాస్,ఇస్కిల్లా ఐలయ్య, కర్రావుల శంకర్,రావుల నర్సయ్య,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేటలో పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేటలోని ప్రియాంక కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి దేవాలయం ఆలయానికి ఆదివారం సాయంత్రం ఘనంగా మహిళలు బోనాలు సమర్పించారు.. ఈ సందర్భంగా మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకొని భాజా భజంత్రీలతో కాలనీలో ఊరేగింపుగా వచ్చి నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాలను సమర్పించారు.. పలువురు మహిళలు భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం.. తదితర సామాగ్రిని సమర్పించారు.. అమ్మవారికి ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాలనీవాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం మున్సిపాలిటీని సందర్శించిన

### స్పెషల్ ఆఫీసర్ కె.ఫల్గున్ కుమార్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీని కె.ఫల్గున్ కుమార్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. బొల్లారం మున్సిపాలిటీలో జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీలు, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. మధుసూదన్ రెడ్డి, ఆర్ ఓ నర్సింలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ గురుకులంలో ప్రవేశాల గడువు పొడిగింపు

**: గురుకుల ప్రిన్సిపాల్ అనురాధ**



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం దాతరపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశం కోసం దరఖాస్తులు పొడిగింపు ఈ నెల 6 వరకు పొడిగిస్తున్నట్లు తూప్రాన్ దాతర్ పల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ తెలిపారు, గురుకులంలో 5 నుంచి 9 తరగతి వరకు ఎస్సీ, ఎస్టీ, బిసి, జనరల్ గురుకుల పాఠశాలలో ప్రవేశం కోసం ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు ఉండేది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఐదు రోజులు పొడిగించినట్లు ఈనెల 6 వరకు దాతరపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ పేర్కొన్నారు.

## రెడ్డి ఐక్య సంఘం అధ్యక్షుడిగా:సుధీర్





రెడ్డి ఐక్య సంఘం అధ్యక్షుడు కార్యదర్శి

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలో రెడ్డి ఐక్య సంఘ సమావేశం ఆదివారం నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. రెడ్డి ఐక్య సంఘం పట్టణ అధ్యక్ష,కార్యదర్శులుగా పుర్మ సుధీర్ రెడ్డి,నారెడ్డి సుదర్శన్ రెడ్డి,కోశాధికారిగా నర్ర శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు.